

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 6 ఏప్రిల్ 2024 | 12 పేజీలు


# రాష్ట్రంలో ఉన్నది చేతగాని అసమర్ధ ప్రభుత్వం



- ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు
- నీటి నీటి నిర్వహణ సామర్థ్యం తెలియకనే రాష్ట్రంలో కరువు పరిస్థితులు
- ఆత్మహత్య చేసుకున్న రైతులకు 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
- పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25000 పరిహారం అందించాలి
- అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- హామీలు నెరవేర్చకుంటే వెంటాడుతాం.. వేటాడుతాం..
- చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి.
- వెంటనే ప్రభుత్వ ఆర్డర్లు అందించి బకాయిలని చెల్లించాలి
- ప్రభుత్వానికి చేతకాకుంటే కాళేశ్వరం ద్వారా తాము ప్రాజెక్టులు నింపి చూపిస్తాం.
- హామీలు నెరవేర్చని ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి.

## బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి/ రాజన్న సిరిసిల్ల/ బోయినపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది అసమర్ధ, చేతగాని చవట ప్రభుత్వమంటూ బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఎండిన పంట పొలాలను పరిశీలించేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన కేసీఆర్ శుక్రవారం సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ హయాంలో నాలుగు సజీవ జల ధారలను సృష్టించామని, మిడ్ మానేరు (మిగతా 2లో)





# బెల్ట్ తీ(మూ)సేది ఎవరు...?

- విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
- మామూళ్ల మత్తులో అధికారులు
- కొత్త బాస్‌కు కనబడని బెల్ట్ షాప్‌లు
- సిండికేట్ గా వైన్స్ షాప్‌లు



**సూర్య మెట్‌పల్లి**

పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు పల్లెల్లో గల్లీకొకటి వెలుస్తున్నాయి. మద్యం విక్రయితలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు.దీంతో ఉదయం నుంచి మొదలుకొని అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్టుషాపులు లేవని అధికారులు చెబుతున్నా అవి లెక్కల వరకే పరిమితమవుతున్నాయి. నూతన ఎక్సైజ్ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా, కల్తీ మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు అదుపు లేకుండా పోతుంది. దీంతో వారి వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు బీర్లుగా కొనసాగుతోంది. డివిజన్ పరిధిలోని అన్ని (మిగతా 2లో)



# తండ్రిని హతమార్చిన తనయుడు



**సూర్య మల్లాపూర్**

జల్సాగా తిరగద్దు అని మందలించిన తండ్రిని తనయుడే దారుణంగా హత్య చేసిన ఘటన మండలంలో కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. హుస్నాబాద్ కి చెందిన అంబదాస్ (54) తన మొదటి భార్య మరణించడంతో మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ కి చెందిన కండెల భోజవ్వ అప్పటికే ఆరేళ్ల వయసు కలిగిన కొడుకు కండెల రవితేజ తో వున్న ఆమెను అంబదాస్ రెండవ వివాహం చేసుకుని గత 15సం. లుగా మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ కాలనీలో నివాసం వుంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రవితేజ ఇంటర్ మొదటి సంవత్సరం చదివి మధ్యలోనే చదువు మానేసాడు. అయితే గత కొద్ది రోజులుగా అంబదాస్ తన కొడుకుగా వున్న రవితేజను పని పాట లేకుండా (మిగతా 2లో)

# ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన మాజీ సీఎం కెసిఆర్

**- పొలమంత ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. - కోదురుపాక హైలెవల్ వంతెన పై నుండి మధ్యమానేరు జలాశయాన్ని పరిశీలించారు..**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రంలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన మాజీ సీఎం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పరిశీలించారు బోయిన్పల్లి మండల కేంద్రంలో ఎండిపోయిన పంటలను సీఎం కేసీఆర్ శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా వరి పంటలు ఎండిపోయిన రైతుల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా పొలాలకు సాగునీరు లేక ఎదుర్కొంటున్న సమస్యల వివరాలను రైతులను అడిగి ఆయన తెలుసుకున్నారు చీర్ల వంచకు చెందిన గంగు రమేష్ అనే రైతు మధ్య మానేరులో చీర్లవంచ



మునిగిపోవడంతో బోయిన్పల్లి మండల కేంద్రంలో నివాసం ఉంటున్నాడు. అయితే బోయినపల్లి కి చెందిన కనపర్తి ప్రభాకర్ బోటుకు సత్తయ్య అనే రైతుల దగ్గర నుండి 10 ఎకరాలు కౌలుకు తీసుకొని వరివేగా నీరు లేక వరి పంట ఎండిపోవడంతో మాజీ సీఎం కేసీఆర్ ముందట వారి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ కేసీఆర్ ముందు సమస్యలు ఏ కరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బంది అవుతుందని కెసిఆర్ దృష్టికి తీసుకువచ్చారు. గత సంవత్సరం సాగునీటికి ఎలాంటి సమస్య లేవని ప్రస్తుతం పొలమంత ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కరెంటు, సాగునీరు కోసం కొట్లాడుదామా అని రైతులను అడుగగా కొట్లాడుదామని అనడంతో జై తెలంగాణ అని కేసీఆర్ అన్నారు. కోదురుపాక హైలెవల్ వంతెన పై నుండి మధ్యమానేరు జలాశయాన్ని పరిశీలించారు.

# బెల్ట్ తీ(మూ)సేది ఎవరు...?

*(మొదటి పేజి తరువాయి)*

మండలాల్లో దాదాపుగా అన్ని గ్రామాల్లో రెండు నుంచి ఆరు బెల్టు షాపుల నిర్వహణ కొనసాగుతుందంటే ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**సిండికేట్ గా వైన్స్ షాప్ లు.**

గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులకు డివిజన్ కేంద్రంలోని వైన్స్ షాప్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి మద్యాన్ని సరఫరా చేస్తున్నారు.వైన్స్ యజమానులు ఒక వైన్స్ షాప్ ను ఎంపిక చేసి బెల్ట్ షాప్ ల కు మద్యం సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. ఆ వైన్స్ షాప్ లో తీసుకువచ్చిన మద్యాన్ని మాత్రమే బెల్ట్ షాప్ లో విక్రయించాలని, దాడులు జరిగిన మద్యం బాటిల్ లపై ఉన్న కోడ్ ను బట్టి అధికారులు సీజ్ చేయరని. ఆ వైన్స్ షాప్ లో కాకుండా మరెక్కడా మద్యం కొనుగోలు చేసి విక్రయించిన దాడులు జరిగితే తమకు సంబంధం ఉండదని హుకుం జారీ చేసినట్లు పలు బెల్ట్ షాప్ ల నిర్వాహకులు బహిరంగంగానే చెబుతున్నారు.

**మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు..**

గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. హెూటళ్లు, కిరాణా షాపులు బెల్టు షాపులుగా తయారవుతున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు లాభార్జన ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించు కోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది. గ్రామాల్లో కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. పట్టణ ప్రాంతాల నుంచి మద్యం కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్ పై ఎమ్మార్పీ రేటు కంటే రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ తంతు వైన్స్ లు అందుబాటులో ఉన్న డివిజన్ కేంద్రంలో కూడా కొనసాగుతుంది.

**...కొత్త బాస్ కు కనబడని బెల్ట్ షాపులు**

గతంలో ఇక్కడ పనిచేసిన ఎక్సైజ్ అధికారిని బెల్ట్ షాప్ ల నిర్వాహకులను లంచం అడగడంతో ఆ వాయిస్ కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ అధికారిని తొలగించిన ఉన్నత అధికారులు ఆమె స్థానంలో కొత్త బాస్ ను నియమించారు. బాధ్యతలు చేపట్టినప్పటిన కొత్త బాస్ కు బెల్ట్ షాపులు కనబడడం లేదా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడపా దడపా పోలీసులు దాడులు నిర్వహించిన అవి నామమాత్రంగానే ఉన్నాయి.దాడులు జరిగిన తీరుమార్చుకోని బెల్ట్ షాప్ నిర్వాహకులు ఎదవిదిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. పట్టణంతో పాటు గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కొత్త బాస్ బెల్ షాప్ లపై చర్యలు తీసుకుంటాడో లేదో ఎదురు చూడాల్సిందేనని పలువురు అంటున్నారు.

## తుక్కు గూడ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- లోక్ సభ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ, పీసీసీ సమన్వయకర్త సుప్రభాత రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తుక్కు గూడ సభ వేదికగా రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో ను విడుదల చేయనున్న సందర్భంగా 10లక్షల మందితో రేపు తుక్కు గూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ లోక్ సభ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పిసిసి సమన్వయకర్త సుప్రభాత రావు అన్నారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుప్రభాత రావు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లీఖార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పాల్గొననున్న ఇట్టి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభ అభ్యర్థిని గెలిపించడం కోసం జిల్లా మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మాణకొండూర్ ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో జిల్లా కరీంనగర్ నియోజక వర్గం నుండి నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నియోజక వర్గం నుండి 1000 మందిని తరలించడం కోసం బస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజు హుస్సేన్, కార్యదర్శి సిరికొండ శివప్రసాద్, నాయకులు కొట్టే ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**- జిల్లా సహకార అధికారి : రామానుజాచారి**

**సూర్య - మానకొండూర్ :**



రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా సహకార అధికారి రామానుజాచారి అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని మానకొండూర్ విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోని ముంజంపల్లి, మద్దికుంట, కొండపల్కల, గంగిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి రామానుజాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం బస్తాను తూకం వేసి కొనుగోళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం రామానుజాచారి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల యాసంగి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కోసిన వెంటనే తేమ శాతాన్ని సరి చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కేంద్రాల్లోనే రైతులకు మద్దతు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. నాణ్యతతో తీసుకువస్తేనే ధాన్యానికి మంచి ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి రామానుజాచారి సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ కిరణ్ కుమార్, కార్యదర్శి లక్ష్మారెడ్డి సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హతమార్చిన తనయుడు

*(మొదటి పేజి తరువాయి)*

జల్సాగా తిరగద్దు అని మందలించగా మండిపడ్డ రవితేజ శుక్రవారం మద్యాహ్నం ఇంట్లో అంబదాస్ ఒక్కడే వుండటాన్ని అదునుగా తీసుకుని గొంతుకోసి చంపేసి పరారయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు మెట్‌పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు, సిఐ నవీన్, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మల్లాపూర్ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతున్నట్లు సిఐ తెలిపారు.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం గుండ్లపల్లి చెందిన వేములవాడ స్వప్న(32) అనారోగ్యం కారణాల వల్ల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వేములవాడ కళవ్వ ఫిర్యాదు మేరకి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి అధ్యక్షుని ఇంట్లో రైతు దీక్ష

**సూర్య వీణవంక**



రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశానుసారం మండల బిజెపి అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి తన స్వగ్రామమైన వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో తన ఇంటిలో మండల బిజెపి అధ్యక్షుడితో పాటు బిజెపి నేతలు రైతు దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ఎన్నికల ముందు వంద రోజులలో చేస్తానన్నా హామీలు రైతు పండించిన పంటకు క్వింటాల్ వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్, రైతు భరోసా కింద ఎకరానికి రైతుకు15000 రూపాయలు, కౌలు రైతుకు 15000 రూపాయలు, రైతు కూలీలకు 12,000 రూపాయలు, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వరి ధాన్యాన్ని కొనుగోళ్ల పేరుతో తాలూ, తరుగు, తేమ పేరుతో క్వింటాల్ కు 10 కిలోల అధిక దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నర్సింహ రాజు, అసెంబ్లీ ఇంచార్జీలు కర్రే సంజీవ రెడ్డి, లింగంపల్లి శంకర్, నేతలు రవీందర్, సదానందం, సమ్మయ్య, రమేష్, దేవాల్ రెడ్డి, మల్లారెడ్డి, గోపీనాథ్, అజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి చిన్నారులకు ఎలక్ట్రానిక్ రాత పలకల బహుకరణ

**సూర్య చొప్పదండి**



మండలంలోని రాగంపేట గ్రామంలో బొడ్ల సరోజన టీచర్‌గా ఉన్న అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు స్థానిక ఆలయ పూజారి డింగరి శ్రీనివాస్-జ్యోతి దంపతులు తమ కుమారుడు డింగరి సత్యనారయణ జన్మదినం పురస్కరించుకొని 15 ఎలక్ట్రానిక్ రాత పలకలు అంద చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు డింగరి శ్రీనివాస్ ని అభినందించారు. బొడ్ల సరోజన అంగన్ వాడి కేంద్రాన్ని ఉత్తమంగా తీర్చి దిద్దడంతో అనేక మంది దాతలు ప్రతి యేడు అంగన్ వాడి కేంద్రానికి అనేక వస్తువులు సమకూర్చడం ఆనవాయితీ గా మారింది. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ బొడ్ల సరోజన, అయా నజ్మా, చిన్నారుల తల్లులు మహేశ్వరి, లావణ్య, రవళి భాగ్యశ్రీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా కార్పొరేటర్, రాష్ట్ర టిఎవైస్ ప్లానింగ్ కమిటీ చైర్మన్ కంసాల శ్రీనివాస్ ఒపూలమాలవేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారుమూల సాంబయ్య, కల్లేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాయమాటలతో రైతాంగాన్ని మోసం చేసింది కాంగ్రెస్

**- కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడార్ల రతన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతాంగాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, అధికారంలోకి రావడానికి రైతులను మభ్యపెట్టి అనేక హామీలు గుప్పించి నేడు దాటవేసే దోరణిలో ఉందని, ఆరు గ్యారంటీలో రైతులకు ఇచ్చిన గ్యారెంటీనీ అమలు చేయలేదని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడార్ల రతన్ అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ కరీంనగర్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు కడార్ల రతన్ తన స్వగృహంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడార్లరతన్ లుమాట్లాడుతూ సాగు నీరు లేక పంటలను కాపాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం రైతులు అనేక కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, సాగునీరు అందించక తీవ్ర ఇబ్బందులు పెడుతుందనీ ఆరోపించారు. రైతన్నలు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు



సాగునీరు లేక నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీ , 15వేల రైతు భరోసా, కౌలు రైతులకు ఇస్తామనీ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతంగంపై చిత్తశుద్ధి ఉంటే పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలనీ, తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించాలనీ,. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలనీ , తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలనీ, ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ. 15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ. 12 వేలు ఇవ్వాలనీ, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలనీ,. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలనీ,సమగ్ర పంటల బీమా ను అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలనీ డిమాండ్ చేశారు. అనంతరం రైతు దీక్ష చేపట్టినమండల అధ్యక్షులు రతన్ కి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేయించారు. ఇట్టికార్యక్రమంలో మండల అధ్యక్షులు కడార్ల రతన్, మండల ప్రధాన కార్యదర్శి వేముల అనిల్ కుమార్ ఓ బి సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టవెని రేణు , యువ మోర్చా మండల అధ్యక్షులు యువ ప్రశాంత్, కదరి శ్రీనివాస్, శ్రీనివాస్,దాసరి రవి, వంశీ,సదానందం, మల్లారెడ్డి, మల్లేశం,ఆనంద్,సురేష్ విజయ్,శ్రవణ్, రాజశేఖర్ , కరణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతర సభకు తరలిరండి

**- ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య తిమ్మాపూర్**



రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని రాజీవ్ ప్రాంగణంలో "జన జాతర" పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా 6 వ తేదీన తరలి వెళ్లాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. ఈ సభలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తారని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి అగ్ర నేతలు హాజరయ్యే ఈ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులంతా స్వచ్ఛంధంగా తరలి వెళ్లాలని కోరారు. మండలాల నుంచి మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, బూత్, క్లష్టర్ ఇంచార్జీలు, పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు.

**సూర్య శంకరపట్నం**



దేశమాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం నాడు శంకరపట్నం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జోగిన పల్లి అనుపమ రావు అధికారికంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆయా కార్యాలయాల సిబ్బంది వీరితో పాటు స్థానిక ఎంపీటీసీ మాజీ సర్పంచ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీప దాస్ మున్షి కోడూరు సత్యనారాయణగౌడ్ కి, బిఆర్ఎస్ నేత బూస అంజయ్య యాదవ్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కోడూరు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్న 6 గ్యారంటీల సంక్షేమ పథకాలు, దేశ సమైక్యత కోసం సోనియా గాంధీ, నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో అఖిల భారత కాంగ్రెస్ అనుసరి స్తున్న సిద్ధాంతాలను, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటాలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు పట్ల ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని రేపు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో పాటు ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రాష్ట్ర ఓబిసి సెల్ సమన్వయకర్త మద్దికుంట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రైతుల సమస్యలపై దీక్ష చేపట్టిన మండల అధ్యక్షుడు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం బిజెపి కార్యాలయంలో రైతు దీక్ష శుక్రవారం 11 నుండి 1 గంటల వరకు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలని తక్షణమే పరిష్కరించాలనీ,అధికార కాంగ్రెస్ ఎన్నికల సమయంలో చెప్పిన వాగ్దాలనీ,రైతు డిమాండ్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో కరీంనగర్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి అలుగువెల్లి సమ్మిరెడ్డి,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య,జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగా జైపాల్,మండల ప్రధాన కార్యదర్శులు దాసరపు నరేందర్,కొయ్యడ అశోక్,ఎస్టీ మోర్చా మండలం అధ్యక్షులు బిజిలి సారయ్య, ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్,సీనియర్ నాయకులు దొంగల రాములు,చింతిరెడ్డి రాజిరెడ్డి,పల్లె శివారెడ్డి,బొజ్జ సాయి,బూత్ అధ్యక్షులు బామాండ్లపల్లి రవీందర్,పెద్దాపురం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గుర్రం రాజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృత్యుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్, ప్రశాంత్, కర్ణాకర్, శ్రావణ్, అనిల్, గడ్డం కుమార్, ఎలవేని శ్యాంసుందర్, అంబాటి సతీష్, ఎండి. సోయల్, ఎండి. జావిద్, బొంగోని హరీష్, ఈదునూరు అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- సుగుర్తి జగదీశ్వరాచారి తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు**



**సూర్య తిమ్మాపూర్**

రైతులు ఎదుర్కొంటున్న పలురకాల సమస్యలతో పాటుగా ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తానని చెప్పిన 6 గ్యారంటీలను అమలు చేయకపోవడంతో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం రామక్రిష్ణ కాలనీలో బీజేపీ నాయకులు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులకిచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేసారు.సరైన నీటి యాజమాన్యం లేక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు 2500 ఇస్తామని తప్పించుకుంటున్నదని ఆరోపించారు.మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, సీనియర్ నాయకులు సానగొండ వాసు, ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కోతి రాజు, రేగూరి సుగుణాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేసిఆర్ కార్యక్రమానికి తరలిన గులాబీ తమ్ముళ్లు

**సూర్య, హుజురాబాద్**

కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మాజీ సీఎం, టిఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర రావు పర్యటించే కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి భారీగా గులాబీ కార్యకర్తలు హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. హుజురాబాద్ పట్టణం నుండి వాహనాల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద నుండి నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, గందె శ్రీనివాస్, ఐలయ్య, శ్రీనివాస్ గౌడ్, చింత శ్రీనివాస్, వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

స్వతంత్ర సమరయోధుడు భారత తొలి ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా ఆయన ఫోటో కు పూలమాలలు వేసి జయంతి ఉత్సవాన్ని దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కనకం రాములు, అలువాలా శంకర్, మామిడి అనిల్ కుమార్, రెడ్డిగాని రాజు,బోయిని సంపత్, బోయిని కృష్ణ బాబు, తూర్పటి అజయ్, అలువాలా సంపత్, అలువాలా అనిల్, కనకం అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం ఆరబెట్టి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి

**- కార్యదర్శి తిరుపతి రెడ్డి**

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. చొప్పదండి ఆధ్వర్యంలో కొలిమికుంట, రుక్మాపూర్, గుమ్లపూర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి ప్రారంభించారు. రైతులు తాము పండించిన పంటను పూర్తిగా శుభ్రం చేసి ఆరబెట్టుకోని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహిపాల్ రెడ్డి, మోహన్,ముద్దం కుమార్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య, చొప్పదండి**



అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ అహర్నిశలు కృషి చేశారన్నారు. స్వతంత్ర సమరయోధుడుగా,సంఘ సంస్కర్తగా రాజకీయ వేత్తగా రానించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కౌన్సిలర్ కొత్తురి మహేష్,ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కడారి గంగరాజు,ప్రధాన కార్యదర్శి అరవింద్ పాల్గొన్నారు.



# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 6 ఏప్రిల్ 2024



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..

**సూర్య మెట్‌పల్లి:-**

భారత దేశ మాజీ ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని సంజయ్ కొనియాడారు.. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, ఎంపీపీ మారు సాయి రెడ్డి, కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, సత్యనారయణ, ఆనంద్ గౌడ్, గాజ రాజారెడ్డి, గజం రవి, ఒజ్జేల శ్రీనివాస్, నవాబ్, జక్కం బాబు, చిన్న రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో....**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మోహన్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమ ంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, టి పి ఓ రాజేంద్రప్రసాద్, ముజీబ్, మెప్మా టిఎంసి సోమడి శివ, వాల్గోట్ నరేష్, అశోక్, నిజాం, జుబేర్



మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**డివిజన్ విద్యుత్ కార్యాలయంలో..**

పట్టణంలోని డివిజన్ విద్యుత్ కార్యాలయంలో ఎడి మనోహర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ. ప్రశాంత్, జే ఏ ఓ. ప్రసాద్,రాజేందర్, లక్ష్మణ్, శ్రీదర్, మొగిలయ్య, బాను చందర్ లు ఉన్నారు.

## బస్టాండ్ లో ప్రయాణికురాలి నుండి 15 తులాల నగల చోరీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల కొత్త బస్టాండ్ లో శుక్రవారం 15 తులాల బంగారు నగలు అపహరణకు గురైన ఘటన చోటుచేసుకుంది. మెట్పల్లికి చెందిన మంగరాణి తన కూతురుతో బీర్పూర్ లో జరిగిన ఒక శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో జగిత్యాల కొత్త బస్టాండ్ లో బస్సు కోసం నిరీక్షిస్తుంది. ఈ క్రమంలో నగలు అపహరణకు గురైనట్లు గుర్తించిన బాధితురాలు వెంటనే జగిత్యాల టౌన్ పోలీసులకు సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్, ఎస్ ఐ నరేష్ లు జగిత్యాల కొత్త బస్టాండ్ కు చేరుకుని బస్ స్టాండ్ లోని కంట్రోల్ రూమ్ లోని సీసీ టివి ఫుటేజ్ లను పరిశీలించారు.అనంతరం బాధితురాలి నుండి ఫిర్యాదు స్వీకరించి జగిత్యాల టౌన్ సి ఐ వేణుగోపాల్ దర్యాప్తు చేస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండలం సర్పరాజ్ పల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి తోట గంగాధర్ ఆధ్వర్యంలో సర్పరాజ్ పల్లి గ్రామానికి చెందిన పలువురు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సమక్షంలో కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో ఏ విధంగా అయితే సర్పరాజ్ పల్లి అభివృద్ధి కృషి చేశారో అదేవిధంగా సర్పరాజ్ పల్లి అభివృద్ధికి కృషి చేస్తామని పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం , సర్పరాజ్ పల్లి మాజీ సర్పంచ్ దానవేని మల్లయ్య, ఉపసర్పంచ్ ఒట్టి సతీష్ ,సింగిల్ విండో డైరెక్టర్ కొక్కు ఎర్రన్న ,బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు తిరుపతి మండల రైతు సమన్వయ కమిటీ సభ్యులు కొక్కు గంగారెడ్డి ,సంఘ గంగ మల్లయ్య ,బిఆర్ఎస్ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్ఆర్ఐ సిమ్మల్ల మధు ,సంఘ చిన్న రాజన్న ,సంఘ రాజ మల్లయ్య, కొక్కు మదన్న ,కొక్కు నర్సయ్య, వత్తి గంగాధర్, బండార్ మహేష్ ,తాలూక లక్ష్మణ్ ,కొక్కు రాజశేఖర్, దాసరి కొండ వెంకటేష్, బంజోజి ప్రసన్న, పాల లక్ష్మీనర్సయ్య, పాల గంగాధర్ ,తాలుక రాజం, బినవేని చిన్న భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**

బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్ లోని చంద్వా గ్రామంలో జన్మించారని భారతదేశ నాలుగవ ఉప ప్రధానిగా పనిచేశారన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలకపాత్ర పోషించారు దేశ హరిత విప్లవం విజయవంతంలో కీలకపాత్ర పోషించారు భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయ సూత్రాల ప్రాముఖ్యతపై అధిక ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని వారి సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కౌన్సిలర్లు ఎంబరి నాగభూషణం మోర్తాడు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ నాయకులు ఆడెపు మధు శ్రీరాములు అమరేందర్ మ్యాకల నర్సయ్య పేట భాస్కర్ నేమూరి భూమయ్య తునుకి సాయి చిలువేరి విజయ్ తెడ్డు విజయ్ చెట్ పల్లి లక్ష్మణ్ పసుల కృష్ణ ప్రసాద్ ఓలెపు రాజేష్ దండిక కిషోర్ చిట్యాల అశోక్ చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య - కథలాపూర్**

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 117 జయంతి వేడుకలు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహిం చారు. మండలంలోని తక్కళ్ల పల్లి, బొమ్మెన, దూలురు గ్రామాలలో ఆయన చిత్రపటం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన నిత్య కృషీవలుడు,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మహా నాయకుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ జవ్వాజి రేవతి, వైస్ చైర్మన్ కిరణ్ రావు, దళిత నాయకులు మాజీ సర్పంచు మొలిగే శ్రీనివాస్, మొలిగే సుదర్శన్, బాలే ఇస్తారు, నీలకంఠం, కలిగొట రాజం, పాలెపు సంజీవ్,ఎనుగంటి ప్రేమ్ కుమార్,బొడ్డు మురళి, నక్క రోషన్, భారత్, నక్క భారత్, బద్ధినపల్లి మోహన్, దువాస హరీష్, నల్ల హరీష్ తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం

### - డీజిల్ లేక నిలిచిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా డిజిల్ లేక రోడ్డుపై రెండు రోజులుగా జీపీ ట్రాక్టర్ నిలిచి పోయింది. గ్రామంలో డ్రైనేజిలలో తీసిన చెత్త రోడ్డుపై అలాగే ఉండడంతో గ్రామ ప్రజలు రోగాల బారిన పడే పరిస్థితి నెలకొంది. 15రోజుల క్రితం ఒకరు డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా మురుగు నీరు వస్తుందని జీపీ సెక్రటరీ కి చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యేక అధికారుల పాలన సక్రమంగా కొనసాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు

# బాబు జగ్జీవన్ రామ్ కు భారత రత్న ఇవ్వాలి

### - జయంతోత్సవాల్లో కేంద్రాన్ని కోరిన కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్, జువ్వాడి బ్రదర్స్

**సూర్య -కోరుట్ల**

స్వర్గీయ భారత మాజీ ఉప ప్రధాని, సమాతవాది డా ,బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై అడుగులు వేద్దామని అంతటీ మహానీయుడికి దేశ అత్యున్నత పురష్కరమైన భారత రత్న అవార్డుతో సత్కరించుకోవల్సిన అవసరముందని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డా ,కల్వకుంట్ల సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు పేట భాస్కర్ అధ్యక్షతన జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జయంతోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని కార్మిక శాఖ మంత్రిగా నేడు అమలవుతున్న అనేక కార్మిక చట్టాలకు సంస్కరణలు తెచ్చిన మహానీయుడు జగ్జీవన్



రామ్ అని కొనియాడుతు భారత రత్న అవార్డుకు నిజమైన అర్హత కలిగిన నాయకుడన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు,కోరుట్ల మండల, పట్టణ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్,కౌన్సులర్లు, పార్టీ శ్రేణులు ,అంబేద్కర్ సంఘాల నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి,మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, శనిగారపు రాజేష్, చిట్యాల లచ్చయ్య, మహేష్,మోర్తాడ్ రాజశేఖర్, ప్రభాకర్,శోభన్బాబు,రాంబాబు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**డా బి ఆర్ అంబేద్కర్ మాల, మాదిగ యువజన సంఘాల ఆద్వర్యంలో పేట భాస్కర్ కు ఘనంగా సన్మానం.....**

జయంతోత్సవాల సందర్భంగా ఇటివలే డాక్టరేట్ అవార్డు పొందిన సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ను స్థానిక డా బి ఆర్ అంబేద్కర్ మాల,మాదిగ యువజన సంఘాల నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి,పసుల కృష్ణ ప్రసాద్, శోభన్బాబు, నగేష్, శనిగారపు రాజేష్, మహేష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్,చిట్యాల లచ్చయ్య, చిట్యాల శ్రీనివాస్, బెక్కెం అశోక్, రామిండ్ల రాంబాబు,మారంపల్లి నర్సయ్య, చిట్యాల అశోక్,కర్ణ, బొల్లే పురుషోత్తం,శేఖర్మహారాజు, దశరథం,జాగర్ల రాజయ్య,మంథని అంజయ్య,గణేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.

# మహనీయుల ఆశయ సాధనలో ముందుంటాం

## - బాబు జగ్జీవన్ రామ్ జయంతి సభలో జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్

**సూర్య మంథని**

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయ సాధనలో బీఆర్ఎస్ పార్టీతో పాటు తాము ముందుంటామని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల స్పూర్తి,త్యాగం,చరిత్రను ప్రజలు అర్థం చేసుకుంటున్నారే కానీ ఎదిగిన నాయకులు మాత్రం అర్థం చేసుకోవడం లేదన్నారు. మంథని నియోజకవర్గంలో ఒక సామాజిక వర్గ నాయకుడికి వత్తాసు పలుకుతూ బానిసలుగా మిగిలిపోతున్నారని, అలాంటి వారి విముక్తి కోసం, బహుజనుల రాజ్యాధికారం కోసం తన పోరాటం కొనసాగుతుందన్నారు. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ ఒకే సిద్ధాంతంతో ముందుకు సాగుతుందని, ఆనాడు అంబేద్కర్ అవమానించిన కాంగ్రెస్ పాలకులు దళితులను వాడుకుని అందలం ఎక్కుతున్నారని ఆయన వివరించారు. ఓట్ల కోసం ఎస్సీ, బీసీలను వాడుకుంటున్నారని, గత ఏడాది మహనీయుల మాసోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు ఉత్సవ కమిటీ వేసుకుని జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా టెంట్ వేసి తామే ఉత్సవాలు జరుపుకుంటామని గలాటా సృష్టించారని, మరి ఈనాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు ఇక్కడ టెంట్ వేసి జయంతి ఎందుకు జరిపించడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం గత ఏడాది ఎన్నికల సమయం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడి ఆదేశాల మేరకు దళిత నాయకులు కమిటి వేసి హంగామా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాదిగ సామాజికి వర్గానికి చెందిన ఆరెపల్లి కుమార్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి నుంచి తొలగించారని, మాదిగ సామాజికవర్గానికి చెందిన కుమార్ ఒక పదవిలో ఉంటే చూడలేని పరిస్థితులు ఇక్కడ ఉన్నాయన్నారు. వైస్ చైర్మన్ పదవి నుంచి కుమార్‌ను తొలగిస్తే రాజోయే



రోజుల్లో కుమార్‌ను అత్యుత్తమ స్థాయిలో ఉండేలా బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బాబు జగ్జీవన్‌రాం బ్రాహ్మణ సామాజికవర్గం, కాంగ్రెస్ పార్టీకి చెందిన వారైనా ఉప ప్రధానిగా అనేక సంస్కరణలు, రిజర్వేషన్‌ల, సేవలు చేశారని, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటు పడిన నాయకుడిగా గుర్తించే తాము ఇక్కడ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేవలం తండ్రి జయంతి ఉత్సవాలు అధికారంగా నిర్వహించాలని కోరుతున్న నాయకులు మహనీయుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆనాడు ఎన్నికల సమయంలో జగ్జీవన్ జయంతిని ఎలా వాడుకున్నారో దళితులను ఎలా మభ్యపెట్టారో అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి కుమార్, తగరం శంకర్ లాల్, వేగోళపు శంకర్ గౌడ్, పెగడ శ్రీనివాస్,కాయిత సమ్మయ్య,వేల్పుల గట్టయ్య, మంథని లక్ష్మణ్, మాచిడి సత్యనారాయణ గౌడ్, రాజపోషం తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న స్విమ్మింగ్ పూల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో స్విమింగ్ పూల్ తెరుచుకుంది. వేసవి కాలం కావడంతో సింగరేణి యాజమాన్యం స్విమ్మింగ్ పూల్‌ను తెరిచారు. ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు ఆదేశాలతో స్విమి ంగ్ పూల్ తెరుచుకుంది. దీంతో ఉద్యోగులు, వారి పిల్లలు స్విమ్మింగ్ చేస్తున్నారు.

## బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య మంథని**



కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీను బాబు సమక్షంలో మంథని నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్ పూసల సంఘం నాయకులు కావేటి సమ్మయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సమ్మయ్య కు దుద్దిల్ల శ్రీనుబాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాదేవి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాలశ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్, మంథని టౌన్ అధ్యక్షులు పోలు శివ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉద్యోగులకు అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గని నందు శుక్రవారం వైద్య-ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ, వేసవి కాలంలో తీసుకోవ లసిన జాగ్రత్తల పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఏరియా వైద్య-ఆరోగ్య విభాగం అధికారిని, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ వేసవికాలంలో ఉద్యోగులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రధానంగా ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున ఆహారపు అలవాట్ల లో మార్పు రావాలన్నారు. మాంసాహారం, మద్యపానం, ధూమపానం జోలికి వెళ్లకపోవడం మంచిదని వారు అన్నారు. అంతేకా కుండా ఆరోగ్యం కోసం పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మేనేజర్ కె.వి.రామారావు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్.సి.రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, భద్రత అధికారి ఆసీఫ్ యాసిన్, సీనియర్ పివో బి.మురళి, పిట్ కార్యద ర్శులు రామిళ్ళ మనోహర్ , పోషం తో పాటు ఇతర అధికారులు, ఉద్యో గులు, కార్మిక సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండల ఐకేపీ ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ఐకేపీ ఏపీఎం శాంతి శైలజా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09.30 గంటలకు ములకలపల్లి లో, 10.00 గంటలకు కమాన్పూర్ లో, 10.30 గంటలకు పేరపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో శుక్రవారం ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ లో డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు కాటం సత్యం, మాజీ జడ్పీటీసీ ఎల్ల రామ్మూర్తి, మాజీ జడ్పీటీసీ మైదం భారతి-వరప్రసాద్, మాజీ ఎంపీపీ నీరజ తులసిరాం, పన్నూర్ ఎంపీటీసీ కొప్పుల గణపతి,



నాగేపల్లి ఎంపీటీసీ తీగల సమ్మయ్య, రామగిరి బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఉడుత శంకర్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు మోత్కూర్ నవీన్ గౌడ్, రామగిరి మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు ముచకుర్తి శ్రీనివాస్, రామగిరి మండలం మహిళా ఉపాధ్యాయురాలు జాగారి రజిత, ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి నారాయణ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సిద్ధం మురళీకృష్ణ, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీధర్, వీణ తదితరులు పాల్గొన్నారు. సెంటినరీ కాలనీ లోని ఎస్అండ్ పిసి కార్యాలయంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహిం చారు. డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారా యణ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్ పి.రాజయ్య, జమిందార్ పి.అర్జున్, ఎస్ అండ్ పిసి సిబ్బంది బొచ్చు శంకర్, బేరం సదానందం, దగ్గుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి

## - జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

**సూర్యమంథని**

మహనీయుల మహోత్సవంలో భాగంగా ఏప్రిల్ 2 నుండి 8 వరకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు తిరుగుతూ ఈరోజు పెద్దపల్లి జిల్లా మంథని చేరుకోవడం జరిగింది. ఈ యాత్రకు మంథని మాల మహానాడు నాయకులు ఘన స్వాగతం పలికారు. మంథనిలోని చాకలి ఐలమ్మ విగ్రహం నుండి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ రక్షణ యాత్రను ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి అనంతరం జాతీయ మాలమహానాడు తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మూల స్తంభాలుగా మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్



రూపొందిస్తే నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌనిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతున్నాయని జీవించే స్వేచ్ఛ, మాట్లాడే హక్కు కోల్పోతున్నామని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ఆర్థిక విధానాల దుష్ఫలితాల వల్ల పేద ధనిక వర్గాల మధ్య రోజు రోజుకి దూరం పెరుగుతుంది అన్నారు. జాతీయవాదం పేరుతో దళిత మైనార్టీ వర్గాలపై జరిగిన దాడుల నుండి మణిపూర్ లో గిరిజన మహిళల ను వివస్త్ర ను చేసిన సంఘటన వరకు రాజ్యాంగ హక్కులను కేంద్రం కాలరాస్తుందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రశ్నించేటువంటి గొంతులను అణచివేస్తూ ప్రశ్నించిన వారిని ఈడి, సిబిఐ, పేరిట కుట్ర కేసులు పెడుతుంది అలాగే 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామనే వరకు తెగించారు అని అన్నారు. అందుకే ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, బుద్ధి జీవులు అందరూ రాజకీయాలకతీతంగా మద్దతు తెలిపి రాజ్యాంగ రక్షణలో భాగస్వాములు కావాలని మరియు ఏప్రిల్ 8న హైదరాబాదులో జరిగే ముగింపు రాజ్యాంగ రక్షణ యాత్ర సదస్సుకు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు అప్పాల పోచ మల్లయ్య, డివిజన్ అధ్యక్షుడు ఎరుకల రమేష్ బాబు, మంథని మండల అధ్యక్షుడు జంజర్ల రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ గొర్రె% శీ%కల సురేష్ మాల మహానాడు నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ సంపత్, జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ లు అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం బడుగు బలహీన



వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని , ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమని అన్నారు. మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారని కులరహిత సమాజం కోసం బాబూ జగ్జీవన్ రామ్ ఎంతో పాటుపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావి సదానందం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జూపాక ఉమామహేశ్వర్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్,నాయకులు మాదాసి సతీష్,ఆడెపు రాజు,ఓదెల రవి, సబ్బని రాజమల్లు, అల్లం దేవేందర్, అంబాల రాజేందర్, పాల రాజేశం, శివరామకృష్ణ, రానవేన క్రాంతి, రామస్వామి, సురేష్, శివప్రసాద్, జగన్, సురేష్, గోవర్ధన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సూర్య,రాయికల్**



ఉద్యానవన పంట మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు మెక్కొండ రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి రూపాయి కూడా పంట రాలేదని,వాతావరణ పరిస్థితులు వల్ల మామిడి పూత వచ్చినప్పటికీ, అది నిలిచి పిందెగా మారకు ఒడానే రాలిపోయిందని,కాసిన కొన్ని చెట్లకు తేనె మంచు, మంగు, పండు ఈగ సోకి తినడానికి, అమ్మడానికి వీలు లేకుండా మొత్తానికి మొత్తం నష్టం జరిగిందన్నారు. రైతులు ఏడాదికి ఒకసారి కాతకు వచ్చే ఈ తోటలను దున్నించడం, నీళ్ళు పారించడానికి కుండీలు కాలువలు,పిచికారి మందులు ,ఎరువులు ఇలా ప్రతి ఏటా చేస్తున్నప్పటికీ ఒక్కరూపాయి కూడా తీసుకో కుండా నష్టం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ప్రకృతి వనాలు మీద ఉన్న దృష్టి,ఉద్యాన వనాలు మీద లేకుండా, రైతులను కనీసం పట్టించు కొలేదని, దీంతో మామిడి పంటలను తొలగించి,పంట మార్పిడికి మరలే అవకాశాలు ఉన్నాయని,ఈ ప్రభుత్వం అయినా మామిడి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## అక్రమ కలప పట్టివేత

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలో అక్రమంగా టేకు కలప నిల్వ వుంచారని విశ్వస నీయ సమాచారం మేరకు డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రమౌళి ఆకస్మిక దాడులు చేసారు. వివరాల్లోకి మండల కేంద్రంలోని ఓ కొట్టం లో కలప నిలువ వుంచారన్న సమాచారం మేరకు శుక్రవారం దాడులు నిర్వహించి సంఘటన స్థలంలో సుమారు 20వేల విలువగల కలపను పట్టుకుని రాయికల్ రేంజ్ ఆఫీస్ కి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ.. అడవులను నరుకుతూ అక్రమంగా కలప అమ్మకాలకు పాల్పడినట్లైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడిలో మల్లాపూర్ ఇంచార్జ్ బీట్ అధికారి విజయ, వసీం లు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య మంథని**



భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆయన కీర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్య ప్రకాష్, మంథని టౌన్ ప్రెసిడెంట్ సబ్బని సంతోష్ లు మాట్లాడుతూ1908ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ సామాజిక వర్గంలో జన్మించినటువంటి బాబు జగ్జీవన్ రామ్ గారు చిన్నతనం నుంచి అనేక సామాజిక ఒడిదుడుగులకు లోనై అనేక ఇబ్బందులు పడుతూ విజ్ఞాన శాస్త్రంలో పట్టా పొంది 1936లో బ్రిటిష్ పార్లమెంట్లో సభ్యుడిగా ఎన్నికై స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ క్యాబినెట్లో ఉప ప్రధానిగా పదవిని, అదేవిధంగా ఇందిరాగాంధీ క్యాబినెట్లో రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి షెడ్యూల్డ్ సామాజిక వర్గానికి ఒక ఐకాన్ గా నిలిచిన వ్యక్తి అన్నారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్క భారతీయ యువత ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, చిలువేరు సతీష్, లక్ష్మణ్ , గురువేష్, బుర్ర రాజు గౌడ్, అశోక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- డీ సి ఎం ఎస్ ఆధ్వర్యంలో**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని డీ ఎస్ ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీ ఎస్ ఎం ఎస్ ఇంచార్జి కదగండ్ల తిరుపతి రైతులతో కలిసి శుక్రవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని తెనుగువానిపల్లి మరియు రంగంపేట గ్రామాల్లో రెండు కొనుగోలు కేంద్రా లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల అనుశారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2203, సీ-గ్రేడ్ రూ.2183 చొప్పున మద్దతు ధర అధికార యంత్రాంగం నిర్ణయించిందన్నారు.గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రా లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు అనిల్,రాకేష్, కిషన్ రైతులు వంచ చంద్ర రెడ్డి, లక్ష్మారెడ్డి, వరుకోలు మల్లయ్య, మోహన్ రెడ్డి, బాలయ్య, రవి, రాజు, విజయ లక్ష్మి, వెంకట్ రెడ్డి, కొమురయ్య,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మండలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**- మండల స్పెషల్ ఆఫీసర్**

**సూర్య తంగళ్లపల్లి**



పద్మా నగర్, మండేపల్లి, రాళ్ల పేట, కస్బే కట్కూర్, గండి లచ్చ పేట గ్రామపంచా యతీ లలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతు ందని మండల ప్రత్యేక అధికారి జిల్లా పంచ యతీ అధికారి వీరబుచ్చయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు మండలంలో నీటి ఎద్దడి లేకుండా, యాక్షన్ ప్లాన్ మూడు రకాలుగా తయారు చేసుకొని ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. నీటి సమస్యలు ఉన్న దగ్గర పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వాటిని కూడా 24 గంటలు పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీ అవార్డుల కొరకు మండలం నుండి అత్యధిక గ్రామ పంచాయతీలు పోటీలో ఉండాలని ఆదేశించారు. అందులో భాగంగా గ్రామపంచాయతీ తరపున ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకున్న పలు గ్రామపంచా యతీల పంచాయతీ అభివృద్ధి సూచిక సంబంధించిన మ్యానువల్, ఆన్లైన్ రికార్డులను మొత్తం కూడా తనకి చేశామని, పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో జోగం రాజు, పంచాయతీ కార్యదర్శులు నీరజ, రఘు, జరీనా, రాజు, వెన్నెల, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య జగిత్యాల**

భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యా నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు జిల్లా, మండల పదాధి కారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- డీఆర్డీఏ పిడి శేషాద్రి**

**సూర్య కోనరావుపేట**



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని డీఆర్డీఏ పిడి శేషాద్రి అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు అజ్మీరా తండా గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని, దళార లను నమ్మిమోసపోవద్దని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబం ధిత అధికారులకు సూచిం చారు. కొనుగోలు కేంద్రాల రైతులకు ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ డిపిఎం పాపా రావు, ఏపీఎం రాకేష్,వ ఎహిళ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు స్వాతి ,ఏగో కపు శిరీష, సులోచన, వసంత,సీసీ లు శోభ, రాణి ,శ్రీదేవి, బాల రాజు, రవి, జనార్ధన్, వివోఏ లు రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, సంధ్య, కవిత, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ల రిటైర్డ్ మెంట్ జిఓ రద్దు చెయ్యాలి

**సూర్య- కోరుట్ల**



తెలంగాణా అంగన్వాడీ టీచర్స్ %౮%హెల్పర్స్ రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ పై వచ్చిన జీవో లో టీచర్స్ కు 1 లక్ష, ఆయాలకు 50, వేలు ఇస్తున్నట్లు ఆర్డర్ ను తెలంగాణా ప్రభుత్వం ఇవ్వటం దురదృష్టం కరం అని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ %౮% హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు. 40 ఏళ్ల పాటు తక్కువ వేతనం తో గొడ్డు చాకిరీ చేపించి వయసు మీదపడిన వృద్ధాప్యం లో అనారోగ్యం తో బాధ పడే సందర్భంగా లక్ష, యాభై వేలు ముష్టి వేసినట్లు ఇచ్చి చేతులు దులుపు కోవటం బాధ్యతా రాహిత్యం అని అన్నారు. తక్షణమే జీవో ను రద్దు చెయ్యాలి అని రిటైర్డమెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు. టీచర్ కు - 5 లక్షలు ఆయా కు ఇవ్వాలి అని పెన్షన్ ప్రతినెలా 5 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.



## కలెక్టరేట్ ఎదుట బిజెపి సత్యాగ్రహ దీక్ష

**సూర్య జగిత్యాల టౌన్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా శాఖ పిలుపుమేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం రైతు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి,రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, బీర్పూర్ మండల జడ్పిటిసి పాత పద్మా రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, యాదగిరి బాబు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ మండల అధ్యక్షులు మండల జిల్లా పదాధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభం పునఃప్రతిష్టాపన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో 700 సంవత్సరాల పురాతన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం నందు ధ్వజస్తంభం పున ప్రతిష్టాపన కార్యక్రమం వేణు ఆచార్యుల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం వలన గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వందల సంవత్సరాలకు ఒకసారి జరిగే ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఆలయ చైర్మన్ కొలిపాక సత్తయ్య, ఎంపీటీసీ కొట్టె సందీప్ , చెల్పూరి ఓదెలు, మేకల మారుతి, బుస మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం..

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

సూర్య వేములవాడ టౌన్

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా ఈ ప్రాంతంలో ఉన్న నాయకులందరూ కలిసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం శుభ పరిణామం ఉన్నారు.. వారు చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ జయంతి ఉత్సవాలు తోడ్పడుతాయని అన్నారు.. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు..నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు



పోవాలన్నారు.. జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు.. వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.. జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమారి కూడా వారి అడుగు జాడల్లో నడుస్తూ దేశానికి సేవలు అందించారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో వారు స్పీకర్ గా ఉండి తెలంగాణ బిల్లు పాసయ్య సమయంలో వారు ఉన్నారని గుర్తు చేశారు.. రానున్న రోజుల్లో వారి ఆలోచన పూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు.. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్,ఎంపీటీసీలు వెల్మ నర్సవ్వ బాల్ రెడ్డి,రంగు వెంకటేశం,బొడ్డు రాములు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు సాంగస్వామి యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి,రూరల్ మండల అధ్యక్షుడు వకూలాభరణం శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడపల్లి గంగరాజు,సంఘ సభ్యులు ఎడపల్లి అనిల్,తలారి రవి ఎడపల్లి మహేష్,తలారి సురేష్ ,ఎడపల్లి నాగరాజు,మాజీ సర్పంచ్ లు అడ్డిక జైపాల్ రెడ్డి,తిరుపతి రెడ్డి,సోయనేని కరుణాకర్, నాయకులు పుల్కం రాజు, కూరగాయల కొమురయ్య,వంగపల్లి మల్లేశం, దానే కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు..



## దీక్ష చేపట్టిన బిజెపి శ్రేణులు

సూర్య సిరిసిల్ల టౌన్

భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ కిసాన్ మోర్చా అధ్యక్షులు సుంకరి బాలకిషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చూపుతున్న వివక్ష కారణంగా రైతు దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా వంద రోజులలో ఆరు గారెంటీలను అమలు చేస్తామని, వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా కింద ఎకరానికి 15000 రూపాయలను ఇవ్వాలని అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు500 రూపాయల బోనస్ ఇస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము వెంటనే ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్,పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం లక్ష్మి నవీన్ యాదవ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేశ్వర్లు,పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సదానందం,గుడ్ల విష్ణు,పండగ మాధవి తదితరులు పాల్గొన్నారు.



## రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

- ఎం నరసింహా

సూర్య సిరిసిల్ల టౌన్

రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని కార్మిక భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐటియుసి రాజన్నా సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అధ్యక్షతన రెండవ ఏఎన్ఎంల సదస్సుకు ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా,రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో రెండవ ఏఎన్ఎం లు పని చేస్తున్నారని అన్నారు. వాస్తవానికి రెండవ ఏఎన్ఎం లను తీసుకు న్నప్పుడు మొదటి ఏఎన్ఎంకు సహాయకురాలిగా మాత్రమే తీసుకున్నారని ఇప్పుడు మొదటి ఏఎన్ఎంతో సమానంగా పనిచేస్తున్నారని ఆ న్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయే కానీ వీరి జీవితాల్లో ఎటువంటి మార్పు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.భారత దేశ వ్యాప్తంగా 1,57,935 మంది రెండవ రెండవ ఏఎన్ఎం లు పనిచేస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో పనిచేసే 5000 మంది ఏఎన్ఎం లతో పోలిస్తే మిగిలిన వారి పని చాలా తక్కువని ఉన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పనులతో వీరు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోజుకు 10 నుండి 12 గంటల పాటు ప్రభుత్వం వీరితో వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆన్లైన్, ఆఫ్లైన్ పనులు కూడా చేయించుకుంటుందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 16 లో రెండవ ఏఎన్ఎం లను కూడా చేర్చి వీరిని రెగ్యులర్ చేయాలన్నారు.సమ్మె కాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన 100% గ్రాస్ శాలరీని వెంటనే అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే రోజులలో వీరి సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు,రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు రాజేశ్వరి,జిల్లా నాయకురాలు వజ్రమ్మ,వసంత,జ్యోతీ తదితరుల పాల్గొన్నారు.

# రైతులను ఓదార్చే నైతిక హక్కు లేదు..

- క్షమాపణలు చెప్పి చొప్పదండి గడ్డపై అడుగు పెట్టాలి కెసిఆర్.. - పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

సూర్య బోయినపల్లి

ప్రతిపక్ష నేత కెసిఆర్ బోయినపల్లి మండల పర్యటన నేపథ్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్పందిస్తూ గత సంవత్సరం వడగళ్ళ వానలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి చొప్పదండి గడ్డపైనుండి ఎకరానికి 10 వేల రూపాయల నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా విడుదల చెయ్యని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి నియోజకవర్గంలో పర్యటించి రైతులను ఓదార్చే నైతిక హక్కు లేదని, అధికారంలో ఉన్నన్ని రోజులు నియంతలా పరిపాలన చేసిన నయా రజాకార్ చంద్రశేఖర్ రావు క్షేత్రస్థాయి పర్యటనకు



రావడం చూస్తుంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్టుందన్నారు. గతంలో వారి ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతుకలను నిర్బంధించిన విధంగా మా ప్రభుత్వం అలా చేయదని, వారి పర్యటనకి అన్ని ఏర్పాట్లు చేశామని కానీ వారు మా నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చనందున భేషరతుగా మా ప్రజలకి క్షమాపణలు చెప్పి మా గడ్డపై అడుగు పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్, రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మన వేణి తిరుపతి , కొడిమ్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ , చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సక్కపేటలో బిజెపి నాయకుల రైతుదీక్ష

సూర్య ఇల్లంతకుంట

మండల శాఖ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సక్కపేట గ్రామంలో ఆయన నివాసంలో రైతు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రైతులు అరు గాలం కష్టపడి, పండించినపంటకు గిట్టుబాటు ధరలు లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగునీరు అందక ఎన్నో వందల ఎకరాలు ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కురిసిన అకాలవర్షాలకు పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే ఎకరాకు రూ. 10వేలను అందిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించక పోవడం



రైతుల పక్షాన నిలుస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 10 వేలు సరిపోవని,ఎకరానికి రూ. 25 వేలను నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.యాసంగి సీజన్ వడ్లు కొనుగోలు ప్రారంభమైనందున తక్షణమే క్వింటాలకు 500 రూపాయల బోనస్ ప్రకటించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో కౌలు రైతులకు15 వేలను ఇవ్వాలని, భూమిలేని రైతులకు 12 వేలఇవ్వాలని,రైతులకు 2లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ఇల్లంతకుంట మండల ఇంచార్జి సాయిని మల్లేశం,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్య క్షులు రెండ్ల మధుసూదన్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల జనరల్ సెక్రెటరీ తిప్పారం శ్రావణ్, మండల ఉపాధ్యక్షులు చిమ్మన గొట్టి శ్రీనివాస్, భూమల అనిల్ కుమార్, మండల్ మీడియా సెల్ బూమల్ల ప్రశాంత్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి కిషన్ గౌడ్,నర్సక్క పేట బూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి, మెరుగు సాయి, రెడ్డి రాంరెడ్డి, నిరటి మధు, దారం తిరుపతి రెడ్డి, బోళ్ల తిరుపతిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

## - నగర అభివృద్ధికి కృత నిశ్చయంతో పని చేస్తా -రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఉప ప్రధానిగా, నాయకుడిగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమానత్వానికి ఎంతగానో కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్వాహణలో స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్, బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి తోపాటు పలువురు కార్పొరేటర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, వివిధ కుల సంఘాల నాయకులు పూలమాలలువేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం జరిగిన జయంతి ఉత్సవాల సభను ఉద్దేశించి శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లా డాతూ కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల కాలం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ 40 సంవత్సరాలపాటు దేశంలోనే అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి పదవులను అధిరోహించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ దేశంలోని దళిత అనగారిన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు వారిని స్ఫూర్తిగా తీసుకోవా లని పిలుపునిచ్చారు. రామగుండం అసెంబ్లీ నియోజ కవర్గ పరిధిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి దిశలోకి తీసుకువెళ్లడానికి కృషి చేస్తున్నానని వివరించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర నుండి చౌరస్తా వరకు జగ్జీవన్ రామ్ మార్గంగా ఆయన ఈ సందర్భంగా నామకరణం చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో హైకోర్టు సీనియర్ న్యాయవాది గొర్రె రమేష్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, అడ్డాల గట్టయ్య, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, పెంట రాజేష్, ముస్తఫా, జనగామ కవితా సరోజిని, కుమ్మరి శ్రీనివాస్, కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.మల్లికార్జున్, తిప్పారపు శ్రీనివాస్, యుగంధర్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పులి మోహన్, మామిడిపల్లి బాపయ్య, కొంకటి లక్ష్మణ్, మంథెన లింగయ్య, శనగరపు రామస్వామి, బూడిద మహేందర్, గద్దల శశిభూషణ్ తదితరులతో పాటు పలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి వేములవాడ ఎమ్మెల్యే ఆది

**- డిసిసి మాజీ సభ్యుడు సత్యనారాయణ**

**సూర్య - కథలాపూర్**



రైతుల పక్షపాతి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అని కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిసిసి మాజీ సభ్యుడు చెదలు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని పెగ్గెర్ల వరద కాలువ పరివా హక రైతులతో పొలాలను పరిశీలించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ రైతుల భాధలు తెలిసిన వ్యక్తిగా పంట పొలాల మీద పూర్తి అవగాహన కలిగి ఉన్న టువంటి మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నీటిని విడుదల చేసి పంటలు పండడానికి దోహదపడ్డారని గుర్తు చేశారు. నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించి వెంటనే ఎస్ ఆర్ ఎస్ పి అధికారులతో మాట్లాడి వరద కాలువ కు మూడు దఫాలుగా నీటిని విడుదల చేయించిన ఘనత తనకే దక్కుతుందని అన్నారు. పంటలు ఎండిపోతు న్నాయని భారస నాయకులు గగ్గోలు పెడుతు ప్రజల్లో సానుభూతి పొందేందుకు నానా తిప్పలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. అసలు కరువు కు కారణం బి ఆర్ ఎస్ నాయకులేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాలిటెక్ గంగారాం, శ్రీనివాస్, అంజయ్య, లవ కుమార్ ఉన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**



బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలే నివని అన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎంపికై ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని, భారతదేశపు మొట్ట మొదటి ఉప ప్రధాన మంత్రిగా పనిచేశారని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా, రక్షణ, వ్యవసాయం, నీటిపారుదల, రైల్వే వంటి విభిన్న శాఖలను నిర్వహించారని తెలిపారు. దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్లమెంటులో బిల్లు ఆమోదంలో వారి కుమార్తె మీరా కుమారి ప్రముఖ పాత్ర పోషించడం జరిగిందని, ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజేష్, నాయకులు రఫీ యొద్దిన్, రాజ మల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి

**సూర్య మెట్‌పల్లి**



వాగులోకి స్నానానికి వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని శుక్రవారం చౌలమద్దిలో జరిగింది. ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బేన కు చెందిన పూజారి శ్రీనివాస్ (30) చౌలమద్ది వాగువద్ద మేస్త్రీ గా పని చేస్తున్నాడు. శు క్రవారం మధ్యాహ్నం మద్యం సేవించి వాగులో స్నానం చేస్తుండడం తో వాగులో మునిగి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

# బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**03 సూర్య తిమ్మాపూర్**





తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ వద్ద బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.కరీంనగర్ రామచంద్రపుర్ కాలనీ చెందిన రిటైర్డ్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి చిక్యాల సాగర్ రావు (69) హైదరాబాద్ వెళ్లి తిరుగు ప్రయాణంలో వాటర్ బాటిల్ కోసం కారు దిగి రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. సంకట స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం, అసమర్థతతో రైతులకు నీటి కష్టాలు

## - కన్నీళ్లు పెడుతున్న రైతన్నకు ధైర్యం, అండ కేసీఆర్ - మాజీమంత్రి, ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అలసత్వం, అసమర్థతతో రైతులకు నీటి కష్టాలు మొదలయ్యాయని, వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ తో కలిసి ఆయన మాట్లా డారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ధైర్యం చెడొద్దని, పార్లమెంట్ ఎన్నికల తదుపరి మేడిగడ్డ కు వెళ్లి అక్కడి నుంచి నీళ్లు మన పంట పొలాలకు తెచ్చుకునేందుకు రైతులు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాడైనా.. నేడైనా రైతన్నకు తోడుగా కేసీఆర్ ఉంటారని, చేతికొచ్చి న పంటలు, నీళ్లందక ఎండిపోయి.. కన్నీళ్లు పెడుతున్న రైతన్నకు ధైర్యం, అండ బీఆర్ఎస్ అధినేత, రైతు బాంధవుడు కేసీఆర్ అని కొప్పుల గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ అని చెప్పి రైతులతో బ్యాంకుల నుండి అప్పులు తీసుకునేలా చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ ఇప్పుడు రుణమాఫీ ఊసే ఎత్తకపోవడంతో రైతులు బ్యాంకు అధికారులతో వేధింపులకు గురి అవుతు న్నారని అన్నారు. పూర్తిస్థాయిలో రైతుబంధు ఇవ్వకపోవడం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుబంధు విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు కు సంబంధించిన డబ్బులు కలెక్టర్ల ఖాతాలో జమ అయినప్పటికీ, వాటి విడుదల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాన్చుడు ధోరణి అవలంబిస్తోందని, అసలు దళిత బంధు ఇస్తుందా లేదా అనే విషయంపై కాంగ్రెస్ పార్టీ నేతలు క్లారిటీ ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిరుపేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా జీవించారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్



పార్టీ ప్రభుత్వ హయాంలో అరిగోస పడుతున్నారని కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాడు గోదావరిఖని పట్టణ కేంద్రంలో చేపట్టబోయే రైతు నిరసన దీక్షలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సింగరేణిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉంటుందని, కొన్ని కారణాల రీత్యా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో పోటీ చేయలేదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పనిచేస్తుందని, యూనియన్ ఇక ఉండదు అని కొంతమంది చేస్తున్న ప్రచారాలు వాస్తవ దూరమని మాజీ మంత్రి తెల్పి చెప్పారు.

# జానపద కళాకారుడు అంబాల రాజయ్యకు నంది ప్రతిభా పురస్కారం.

**- హర్షం వ్యక్తం చేస్తున్న గంగారం గ్రామస్తులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన జానపద కళాకారుడు అంబాల రాజయ్యకు నంది ప్రతిభా పురస్కారం 2024 అవార్డుని శిఖర ఆర్ట్స్ హైదరాబాద్ సంస్థ శుక్రవారం రవీంద్రభారతిలో జానపద కళాకారుడు అంబాల రాజయ్యకు అందించారు.ప్రముఖ కవి కథారచయిత దర్శకులు జే కే భారవి, సినీ రచయిత మల్లిక్, సినిమాటోగ్రాఫర్ అశోక్ కుమార్, సెన్సార్ బోర్డ్ సభ్యులు దరువు ఎల్లన్న,



పీసీసీ అధికార ప్రతినిధి మరికంటి భవానిరెడ్డి ల చేతుల మీదుగా నిర్వాహకులు పురస్కారం అందించారు. జానపద విభాగంలో గత కొన్ని ఏళ్లుగా విశిష్ట సేవలు అందిస్తున్న అంబాల రాజయ్యకు నంది ప్రతిభ పురస్కారం అందడం పట్ల గంగారం గ్రామస్తులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అంబాల రాజయ్య మాట్లాడుతూ జానపద కళా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గానుగుర్తించి నన్ను అవార్డుకు ఎంపిక చేసినందుకు ప్రోగ్రాం డైరెక్టర్ ఉప్పులేటి నరేష్ కు తెలంగాణ ధూమ్ ధామ్ ఫౌండర్ అంతడుపుల నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొమిరెడ్డి రాములు ప్రథమ వర్ధంతి వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్**

ప్రజా రాజకీయాల్లో ఆదర్శ నాయకుడిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన ప్రజా నేత సుప్రీంకోర్టు న్యాయవాది,మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే,ఫ్లోర్ లీడర్ కొమిరెడ్డి రాములు అని టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు ,తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ కొనియాడారు. శుక్రవారం కొమిరెడ్డి రాములు ప్రథమ వర్ధంతి వేడుకలను టీ బీసీ జేఏసీ,తెలంగాణ మున్నూరు కాపు సంఘాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని పుప్పాల నారాయణ ,హరి నర్సయ్య పటెండ్ల స్మారక భవన్ లో నిర్వహించి , రాములు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొమిరెడ్డి రాములన్న విద్యార్థి దశలో 1969 తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా తెలంగాణ ఉద్యమాన్ని విద్యార్థులు,యువజన సంఘాలతో ఉధృతం చేశాడని,ఆ కాలంలో తాను ఉమ్మడి జిల్లా తెలంగాణా విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా పనిచేశానని గుర్తుచేశారు.మెట్ పల్లి ఎమ్మెల్యేగా 2004 నుంచి 2009 వరకు అసెంబ్లీలో జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. తర్వాత కాంగ్రెస్ పార్టీ అనుబంధ సభ్యుడుగా గ్రామ పంచాయతీ గా ఉన్న మెట్ పల్లిని మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయించారని,ఆయన హయాంలోనే మెట్ పల్లి కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయించి నగర బాటలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిని మెట్ పల్లి కి తీసుకు వచ్చిన ఘనుడని కీర్తించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే మహేందర్, టీ బీసీ జేఏసి రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్,కార్యదర్శి శివ ప్రసాద్,మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పుప్పాల గంగాధర్,నాయకులు మాజీ కౌన్సిలర్ పుప్పాల అశోక్ కుమార్, చిట్ల అంజన్న,రవీందర్,క్యాస రగునందన్ రెడ్డి,హరి రవీందర్,పుప్పాల కిశోర్ కుమార్,నర్సింగా రావు, వొడ్నాల వెంకటేశం,చిందం మనోహర్ పటేల్,కొండెం గారి శ్రీధర్, పి.విజయ,గంగం జలజ, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని రెండు మసీదులలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సర్వమత సమానత్వానికి పత్రిక అని.. సెక్యులర్ భావజాలం ప్రజల్లో పెరిగేందుకు ఇలాంటి ఇఫ్తార్ విందులు మరింతగా తోడ్పడతాయన్నారు. రంజాన్ లో నిర్వహించే కార్యక్రమాలు హిందూ, ముస్లింల ఐక్యతకు తోడ్పడుతాయని తెలుపుతూ రంజాన్ పండుగ విశిష్టత గురించి తెలియజేశారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెంబర్లు గంట వెంకట రమణారెడ్డి, టీవీ సురేష్ బాబు, కళాధర్ రెడ్డి, మేకల మారుతి, దొంతుల సురేష్, తీగల శ్రీధర్, ఎండి.ముజీబ్, అక్బర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల**

ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం మల్యాలఎక్స్ రోడ్ వద్దఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ముప్పారపు రామస్వామి పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి మాజీ ఎంపీపీ ఏడిపెల్లి అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి ముత్యంపేట మాజీ సర్పం చ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం నాయకులు మ్యాక లక్ష్మణ్ ,నక్క రాజయ్య,మారంపల్లి లక్ష్మణ్, ముప్పారపు రవీందర్, బెజ్జంకి చిన్న దుర్గయ్యగుడిసె రవి,నక్క అనిల్, చేవులమద్ది గంగయ్య, బెజ్జంకి నర్సయ్య, ముత్యాల ఈశ్వర్, తైదల అంజయ్య,మరపల్లి గంగయ్య వెంకట స్వామి, మల్యాల,దేవయ్య, లక్ష్మణ్,కొత్తూరు నర్సయ్య,దొనకొండ కాంతయ్య, మునుగురీ శంకర్ మారంపల్లినారాయణ మారంపల్లి చిన్నయ్య పాల్గొన్నారు.




## చలివేంద్రం ప్రారంభం...

**సూర్య మెట్‌పల్లి:-**

ఎండల తీవ్రత దృశ్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు పట్టణ మున్సిపల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, టి పి ఓ రాజేంద్రప్రసాద్, ముజీబ్, మెప్మా టిఎంసి సోమడి శివ, వాల్గోట్ నరేష్, అశోక్, నిజాం, జుబేర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డి-83 కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు విడుదల

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని చెరువులో నుంచి డి-83 కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీళ్లను కాంగ్రెస్ నాయకులు విడుదల చేశారు. నీరు లేక ఎండుతున్న పొలాలు, రైతుల కోసం నీరు అందించడం కోసం మంథని నియోజకవర్గంలో అన్ని మండలాల కి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని ఉద్దేశంతో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ మైదం భారతి ప్రసాద్, బర్ల శ్రీనివాస్, దుబ్బాస్ శ్రీనివాస్, మైదం బుచ్చయ్య, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వీరంగం సృష్టించిన వ్యక్తి అరెస్టు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మామిడిపల్లిలో ఈనెల 3న బైక్ పై వచ్చి మద్యం మత్తులో వీరంగం సృష్టించి పలు దుకాణాలలో ఫ్రిడ్జ్ ను ధ్వంసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి బైక్ పై వచ్చి మామిడిపల్లి లో అర్ధ రాత్రి సమయంలో పలు దుకాణాల డోర్లు కొట్టి భయభ్రాంతులకు గురిచేసి వస్తువులను ధ్వంసం చేశాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసి ఫుటేజ్ ను పరిశీలించి రాజేష్ ను గుర్తించి , అతని బైక్ ను సీజ్ చేసి రాజేష్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## అంగన్వాడీల రిటైర్మెంట్ జివో రద్దు చెయ్యాలి

**- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి**



**సూర్య జగిత్యాల**

తెలంగాణా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ పై వచ్చిన జివోలో టీచర్స్ కు 1 లక్ష. ఆయాలకు 50, వేలు ఇస్తున్నట్లు ఆర్డర్ ను తెలంగాణా ప్రభుత్వం ఇవ్వటం దురదృష్టం కరం అని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు. 40 ఏళ్ల పాటు తక్కువ వేతనం తో గొడ్డు చాకిరీ చేపించి వయసు మీదపడిన వృద్ధాప్యం లో అనారోగ్యం తో బాధ పడే సందర్బంగా లక్ష. యాభై వేలు ముష్టి వేసినట్లు ఇచ్చి చేతులు దులుపు కోవటం బాధ్యతా రాహిత్యం అని అన్నారు. తక్షణమే జి వో ను రద్దు చెయ్యాలి అని రిటైర్డమెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు. టీచర్ కు 5 లక్షలు ఆయా కు ఇవ్వాలి అని పెన్షన్ ప్రతినెలా 5 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.



## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్

**సూర్య మెట్‌పల్లి:-**

బడుగు బలహీన వర్గాల ప్రజలకి బాబూ జగ్జీవన్ ఒక ఆశాజ్యోతి గా నిలిచారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి, తునికి వేణు గోపాల్ లు అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా పట్టణంలోని కోర్టు లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ ఫోటోకి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు, సమాజానికి బాబూ జగ్జీవన్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకటనర్సయ్య, వద్దేపల్లి శ్రీనివాస్, దయ్యా రాజారాం, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఒజ్జల శ్రీనివాస్, న్యాయవాదులు బక్కురి రమేష్, మగ్గిడి హరిభూషన్, మన్నె గంగాధర్, మగ్గిడి నర్సయ్య, బత్తుల దీక్షిత్, ఇల్లేందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.

**సూర్య.ఇల్లంతకుంట**

స్వతంత్ర సమరయోధుడు, భారత తొలి ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సంఘ సంకర్త అని,అనగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అదే విధంగా పలు గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జమాల్, ఫిషరీస్ అధ్యక్షులు జెట్టి మల్లేశం, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసు పాక రమేష్, మండల కార్యదర్శి నేతబాబు, మండల సీనియర్ నాయకులు అల్లపు రజినీకాంత్, ప్రశాంత్, ఎలుక అనిల్, రాజయ్య, శేఖర్, బాబు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిందం శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం117వ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ చోటు,శ్రీరాముల వెంకటేశం, రెడ్డిమల్ల భాను,ఎస్ కే.మోసిన్,అకేని సత్తిష్,వెంగళ అశోక్,సబ్బాని వేణు,తాడికొండ శ్రీనివాస్,తడక వెంకటేష్,ఆడేపు ప్రసాద్,మ్యాన ఆదిత్య,సుంకోజి రాజు,రొండ్ల శ్రీనివాస్,జడల రాజు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

దేశ మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు హుజురాబాద్ డివిజన్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. జగ్జీవన్ రామ్ చూపిన బాటలో ఈ తరం నాయకులు పయనించాలని, అట్టడుగు వర్గాల నుండి ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి జగ్జీవన్ రామ్ చేరాడని, ఆయన స్ఫూర్తితో నేటితరం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్, చందా గాంధీ, సత్యనారాయణ రావు, రాజేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చింత శ్రీనివాస్, ముక్క రమేష్, మొలుగూరి పూర్ణచందర్, పంజాల శ్రీధర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో....**

మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ జగ్జీవన్ రామ్



117వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, వేల్పుల విజయ్ కుమార్, ఎర్ర రవీందర్, యేముల పుష్పలత, కొలిపాక శంకర్, సొల్లు దశరథం, మిడిదొడ్డి రాజు, గంట కిరణ్ రెడ్డి, అప్పాల రఘుపతి, సొల్లు సునిత, నర్సింగ్, పిట్టల మొగిళి, మోరె తిరుపతి, ముద్రవేణి వేణు, యెగ్గని శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో....**

జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జయంతి కమిటీ అధ్యక్షులు వేల్పుల రత్నం, సలహాదారు బత్తుల రాజలింగం, వేల్పుల ప్రభాకర్, వెంకన్న, మిడిదొడ్డి రాజు, కుమార్, ఖాలీద్ హుస్సేన్, వసంతు సమ్మయ్య, ప్రభాకర్, కమిటీ అధ్యక్షుడు రొంటాల సుమన్, ప్రధాన కార్యదర్శ మిడిదొడ్డి సుధాకర్, ప్రచార కార్యదర్శి డాక్టర్ తడికమళ్ళ శేఖర్, మోరే సతీష్, ఇమ్మడి దయాకర్, కొండ్ర నరేష్, కొలిపాక శంకర్, రుద్రారపు రామచంద్ర%శీ%, సాదుల రవీందర్, కళాకారులు రామ్ రాజేశ్వర్, ఎర్ర సురేష్, రిటైర్డ్ ఎంఈవో జమదగ్ని, కనకం వెంకటస్వామి, తిప్పారపు భువన చంద్ర, అంబాల రవీందర్, తాళ్ళపల్లి అమరేందర్ గౌడ్, ఎర్ర కుమార్, వేల్పుల భాస్కర్, రామ్ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో....**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ లో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కరుణాకర్, జెల్ల సుధాకర్, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, తూర్పాటి రాజు, కల్లేపల్లి రేణుక, అంకతి శ్రీనివాస్, సంజీవ రెడ్డి, తిప్పబత్తిని రాజు, యంసాని శశిధర్, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, మధిర రమేష్, భాస్కర్ యాదవ్, యాట రాజేష్ ఖన్నా, కుసుమ సమ్మయ్య, ఆవుల సదయ్య, సారంగపాణి, రాపాక రాజు, నీలం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవాలని బిజెపి దీక్ష

**సూర్య, హుజురాబాద్**

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం హుజురాబాద్ లో బిజెపి నాయకులు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలో కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయని, ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగింది. పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని అన్నారు. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని కోరారు. ఒక్కో ఎకరాకు రూ. 20 నుండి రూ. 30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ ప్రకటించాలని, ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని, ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారని, మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కార్యదర్శి బింగి కర్ణాకర్, పట్టణ ఉపాధ్యక్షులు అంకతి శ్రీనివాస్, తూర్పాటి రాజు, సంజీవ రెడ్డి, యంసాని శశిధర్, గంగిశెట్టి ప్రభాకర్, రేణుక, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, భాస్కర్ యాదవ్, యాట రాజేష్, మధిర రమేష్, ఆవుల సదయ్య, కుసుమ సమ్మయ్య, నీలం రవీందర్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి యువకుని మృతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రూరల్ మండలం ఏలబోతరం వద్ద బైక్ అదుపు తప్పి తహర్ కొండాపూర్ కు చెందిన కానవెని తిరుపతి(35)మృతి చెందాడు.పని నిమిత్తం కరీంనగర్ వెళ్లే క్రమంలో అతి వేగంతో బైక్ నడపడంలో అదుపు తప్పి చెట్టుకు డీ కొని పక్కనున్న పొలంలో పడి ఊపిరి ఆడక మృతి చెందాడు.మృతిని తండ్రి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## గంగ స్నానం తో మొదలైన గట్టు మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి మల్లన్న పల్లి గ్రామాలలో కొలువైన శ్రీ గట్టు మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం కాళేశ్వరంలో దేవతామూర్తుల విగ్రహాలకు గంగ స్నానం చేయించి గంగపట్నం వేయించి తిరుగు ప్రయాణంతో ప్రారంభమయ్యాయి. అనంతరం ఈ విగ్రహం మూర్తులను మల్లన్న పల్లి గ్రామంలో గల హనుమాన్ దేవాలయంలో ఉంచడం జరుగుతుంది . శనివారం సాయంత్రం సుమారు ఐదు గంటల ప్రాంతంలో ఈ విగ్రహ మూర్తులకు ప్రత్యేక పూజల అనంతరం శోభాయాత్రతో అశేష భక్త జనుల నడుమ వేదమంత్రాలు సన్నాయి వాయిద్యాలతో మల్లన్న పల్లి హనుమాన్ దేవాలయం నుండి రాచపల్లి మీదుగా గట్టు మల్లన్న స్వామి దేవస్థానానికి తరలించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలియజేశారు. ఈనెల 7 ఆదివారం నాడు శ్రీ గట్టు మల్లన్న స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా పెద్ద పట్నం వేసి స్వామివారికి ఒగ్గు పూజారులు ప్రత్యేక పూజల అనంతరం భక్తులు దర్శనం చేసుకుంటారని, అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని, కావున రాచపల్లి మల్లన్న పల్లి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులందరూ ఈ మహత్తర కార్యక్రమాన్ని తిలకించి గట్టు మల్లన్న స్వామి ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని ఆలయ కమిటీ నిర్వాహకులు కలాల రామ్ రెడ్డి, ముదుపు బాపిరెడ్డి, వేముల అనిల్ రెడ్డి, సాదుల రాజు, సాదుల సాంబయ్య, బుద్ధార్తి కుమార్, బుద్ధార్తి గణేష్, బుద్ధార్తి ప్రవీణ్, బెల్లం హరీష్, ఒగ్గు పూజారులు మద్దూరి సదానందం, మద్దూరి మల్లేష్, మద్దూరి ప్రశాంత్, ఒగ్గు యాది లు కోరుచున్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**సూర్య, ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిమ్మని రమేష్ కొత్తూరు నరసయ్య యూత్ సభ్యులు బంగారు దాస్ నల్లూరి సాగర్ గడుసుంద రమేష్ అరుణ్ దినేష్ మారుతి ప్రవీణ్ అక్షయ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**సూర్య, సిరిసిల్ల**

భారత దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దళిత జాతి అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి,దేశానికి ఆయన చేసిన సేవల్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, నాగుల సత్యనారాయణ గౌడ్, లక్ష్మీనారాయణ, కాముని వనిత,ఆకునూరు బాలరాజు,మ్యాన ప్రసాద్ పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి లో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ నిత్యం కృషి చేశాడు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు మోహన్ నాయక్, ప్రకాష్ నాయక్, మధు, రాజు, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కోల ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా సయ్యద్ జమాలుద్దీన్ నియామకం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పలు నియామకాలు చేపట్టడం జరిగింది.చొప్పదండి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది కోల ప్రభాకర్ ని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, కరీంనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేత జమాలుద్దీన్ ని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేసినారు.జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కోల ప్రభాకర్, సయ్యద్ జమాలుద్దీన్ తమ నియామకం పట్ల జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, డిసిసి అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణకి, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీ పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలను ఆరోపణలను తిప్పికొడతామని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.



# రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఏమైంది

**- బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు**

**సూర్య, జమ్మికుంట రూరల్**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ ఏమైందని బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు గృహంలో రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 4 నెలలు గడుస్తున్న రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. ఎన్నికలకు ముందు డిసెంబర్ 9 వ తేదీన రుణమాఫీ చేస్తా అని చెప్పి ఇప్పటివరకు చెయ్యలేదన్నారు. అదే విధంగా రాష్టంలో వరి పంటకు రూ. 500 బోనస్ ప్రకటించి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రైతులను ఓట్ల కోసం వాడుకోని ఇప్పుడు ఎల్లక్షన్ కోడ్ అని మభ్య పెడుతున్నారని అన్నారు. అకాల వర్షాలకు ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటికి ఇంతవరకు పరిహారం అందలేదని, వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని బీజేపి మండల పార్టీ పక్షన కోరుతున్నామని అన్నారు. ఒక్క ఎకరాకు రూ. 20 నుండి రూ. 30 వేలు వరకు పెట్టుబడి ఖరులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ. 10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదు కాబట్టి పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల చోప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని చేయాలని భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ తరపున కోరుచున్నామని అన్నారు. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరాకు రూ. 15000, భూమి లేనీ వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వాలని, రైతులకు రూ.2 లక్షల ఋణమాఫీనీ తక్షణమే అమలు చేయాలని అన్నారు. వెంటనే ప్రకటించని యెడలా రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సంపల్లి సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, అసెంబ్లీ కో ఆర్డినేటర్స్ కర్ర సంజీవరెడ్డి, లింగంపల్లి శంకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గిరవేనా ఐలయ్య, సాంబమూర్తి, రాజయ్య, సంపత్ రావు, దుగ్గల రవి, తిక్క శేఖర్, లింగమూర్తి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



డా.బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ లోని సమావేశ మందిరములో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భారత తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ సి. వినోద్ కుమార్, రీజనల్ మేనేజర్, కరీంనగర్ ఎన్ సుచరిత, జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ మాట్లాడుతూ జగ్జీవన్ రాం ఆ కాలంలోనే ఉన్నత విద్యను అభ్యసించి దాదాపు 40 సంవత్సరముల సుధీర్ఘ కాలం క్రియాశీల రాజకీయాలలో వుండి భారత ఉప ప్రధానిగా, నెహ్రూ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమములో భాగ్రావు, సెక్యూరిటీ అధికారి, కరీంనగర్ జోన్, ఎస్ భూపతిరెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్), ఎ. విలాస్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్, కరీంనగర్ జోన్, ఎం. చంద్రయ్య, పర్సనల్ ఆఫీసర్, కరీంనగర్ 1, 2డిపోల మేనేజర్లు ఎల్ మల్లేశం, వి. మల్లయ్య, బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజినీ కృష్ణ, దొంత రాజయ్య, ఎస్.సి. ఎస్.టి. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రాంనర్సయ్య, రజినీ కుమార్, జోనల్, రీజనల్ కార్యాలయాల సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్యారడైజ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రేకుర్తిలోని స్థానిక పారడైజ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం సాయంత్రం సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE) వేదికగా ఘనం గా నిర్వహించారు. పాఠశాలలో యూ.కె.జీ చదువుచున్న విద్యార్థులు ప్రీ ప్రైమరీ తరగతులు పూర్తిచేసుకొన్న సందర్బంగా ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాలలో చైర్మన్ డా.పి.ఫాతిమారెడ్డి, ప్రత్యేక అతిథిగా డా.మౌనిక రెడ్డి యం.డి.పిజిషియన్ విచ్చేసి వేడుకలకు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాఠశాలలో చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అతిది డా.మౌనిక రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఆరోగ్యవంతులుగా పెంచాలని బాల్యం నుండి ఆరోగ్యం, చదువు పట్ల శ్రద్ధ తెలంగాణ ప్రత్యేకత అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ఇట్టి కార్యక్రమాల్లో చైర్మన్ డా.పి.ఫాతిమారెడ్డి, డా. మౌనిక రెడ్డి, అకాడమిక్ సీ.ఈ.వో. ఉమాకాంత్, ప్రిన్సిపల్స్ వసంత, భార్గవ్, నిరంజన్, వైస్ ప్రిన్సిపల్ మధు, ఇంచార్జి సంధ్య , ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు 2లక్షల రుణమాఫీ చేయాలి

**- బీజేపీ మండల అధ్యక్షులు: రాపాక ప్రవీణ్**



**సూర్య - మానకొండూర్:**

రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయా లని మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ నివాసంలో రైతు సత్యగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వరి ధాన్యానికి బోనస్ కింద 500/- రూపాయలు వెంటనే చెల్లించాలన్నారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానా 25000/- రూపాయలను నష్టపరిహారం అందించాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు ఎకరాన 15వేల రైతు భరోసా పదిహేను వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలను నెరవేర్చే అంతవరకు ప్రజల తరపున బిజెపి పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రంగు భాస్కరాచారి, గుర్రాల వెంకటరెడ్డి,మండల ఇంచార్జి ఎడబోయిన రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి,మండల ప్రధాన కార్యదర్శిలు కత్తి ప్రభాకర్ గౌడ్, కంది రాజీ రెడ్డి, లక్ష్మారెడ్డి, పాకాల పురుషోత్తం రెడ్డి,పోచంపల్లి శ్రీనివాస్, గాడిచర్ల భూమయ్య, బుర్ర సత్యనారాయణ గౌడ్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్,కోల వీరేశం గౌడ్, కొమ్మ అనిల్ యాదవ్, నిరంజన్ చారి తదితరులు పాల్గొన్నారు...

## బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ స్థాయి యుద్ధభేరి సదస్సును విజయవంతంచేయండి

**- బీఆర్ఎస్ నాయకులు :బోనగిరి ప్రభాకర్**

**సూర్య - మానకొండూర్ :**

బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ స్థాయి యుద్ధభేరి సదస్సు ఈ నెల ఆదివారం కరీంనగర్ పట్టణంలోని దాసరి విజయ గార్డెన్ జరిగే సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు బోనగిరి ప్రభాకర్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్.యస్ ప్రవీణ్ కుమార్ హాజరుతున్నట్లు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ను పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అల్గునూర్ చౌరస్తా నుండి దాసరి విజయ గార్డెన్ వరకు భారీ ర్యాలీ ఉంటుందని కావున మానకొండూరు నియోజకవర్గం లోని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు అన్ని కుల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు..

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుడేపు సారంగపాణి, వంగ రామకృష్ణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఈ దేశానికి సంఘసంస్కర్తగా,స్వాతంత్ర్య సమరయోధుడిగా,. భారత పార్లమెంట్ లో నలభై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉపప్రధానిగా వ్యవహరించడమే కాక భారత రక్షణ మంత్రిగా,వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం ద్వారా వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో వీరి కృషి ఎనలేనిదని, అలాగే దేశంలో బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న అంటరానితనాన్ని రూపుమాపేందుకు వీరి కృషి అమోఘమని, రాజ్యాంగం రచనలో తన వంతు కృషి చేశారని అన్నారు. అందుకే వీరి పుట్టిన రోజును ప్రతి సంవత్సరం సమతా దివాస్ గా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ది కుమార్,మేకల సురేష్,అన్నం ప్రవీణ్, దంసాని తిరుపతి ,దొంతుల రాజేశం ,మడిపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల యువకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరడానికి రాగా ఎండీ. సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోవు పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి వీణవంక మండలంలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని, కొత్తగా పార్టీలోకి చేరిన వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ. సాహెబ్ హుస్సేన్, మొలుగూరి సదయ్య, ఈదునూరి పైడి కుమార్, ఎండీ. సజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట జడ్పిటిసి కార్యాలయంలో డాక్టర్. బాబు జగ్జీవన్ రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట శ్రీరాం శ్యామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా బాధ్యతలు నెరవేర్చాడని కొనియాడారు 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడన్నారు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని తెలిపారు ఈ కార్యక్రమంలో నిమ్మల శంకర్,పోడేటి అనిల్, అరవింద్, రవి ,మనోజ్, క్రాంతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 133వ జయంతోత్సవ కమిటీ ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ఈనెల 14న నిర్వహించే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్, బొరగాల సారయ్య, కమిటి చైర్మన్ గా ఎండి. ఖలీద్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా మంద బిక్షపతి, గొట్టె జమదగ్ని, రొంటాల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇల్లందుల సమ్మయ్య, కార్యదర్శులుగా రావుల రాజేష్, ఎర్ర రాజ్ కుమార్, తూర్పాటి రాజు, దేవనూరి రవీందర్, కోశాధికారిగా ఇప్పలపల్లి చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శిగా తులసి లక్ష్మణమూర్తి, బొడ్డు సంజీవ్, అంగిడి సాయి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస్, తునికి వసంత్, ఎర్రబొజు నారాయణ, రుద్రారపు రామచంద్రం, ఎర్ర రాజ్ కుమార్, బొడ్డు సంజీవ్, ఎర్ర రమేష్, తునికి సమ్మయ్య, తిరుపతి, బొరగాల రాజయ్య, ఎర్ర మొగిలియ్య, పొడిశెట్టి వెంకటేశ్వర్లు, కొలిపాక సమ్మయ్య, లక్ష్మణమూర్తి, రాజేష్, ఉప్పు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

**- 31 గంటల దీక్ష చేసిన కొప్పుల ఈశ్వర్ రైతాంగం సమస్యలపై 31 నిమిషాల పాటైన ఆలోచించారా**

**- తాను ఎమ్మెల్యే ఉన్న పదవి కాలంలోపే ధర్మపురిలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి ధర్మపురినీ సస్యశ్యామలం చేస్తా**

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు తుక్కుగూడలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలను కోరారు. శుక్రవారం ధర్మపురి లోని వారి నివాస కేంద్రంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా లక్షణకుమార్ మాట్లా డుతూ తుక్కుగూడ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న బహిరంగ సభకు ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావా లన్నారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన స్పందిం చారు. వర్షపాతం తక్కువగా నమోదు కావడం ఎస్సారెస్పీ, ఎల్లంపెల్లి లో నీటిమట్టం తక్కువగా ఉండటం వల్ల రైతులకు సాగు నీరు అందించే విషయంలో కొంత సమస్యలు ఏర్పడటం జరుగుతుందన్నారు. గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిదులు ధర్మపురి కి శాశ్వత మంచి నీటి పరిష్కారం చూపించలేదని గుర్తు చేశారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపెల్లి లో 31 గంటల దీక్ష ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం లింక్ 2 పేరుతో మన ప్రాంత నీళ్లను సిరిసిల్ల సిద్దిపేట కు తరలిస్తున్న మంత్రి హెూదాలో ఉన్న కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించలేదన్నారు. 2016 లో మొదలు పెట్టిన రోల్లవాగు ప్రాజెక్ట్ ఇప్పటి వరకు పూర్తి కాలేదు,



అక్కపెల్లి చెరువు రి డిజైనింగ్ పేరు చెప్పి పాలాభిషేకాలు చేయించుకోవడం జరిగింది తప్ప పనులు జరగలేదన్నారు. 31 గంటల దీక్ష చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి రైతాంగం గురించి, వారికి సాగు నీరందించే విషయం గురించి 31 నిమిషాలపాటైన ఎప్పుడైనా ఎక్కడైన ఆలోచించారా అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న పదవి కాలంలోపే ధర్మపురిలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి ధర్మపురినీ సస్యశ్యామలం చేస్తానని లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు కూడా అడగనని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు నియోజక వర్గంలో ఉన్న లిఫ్ట్ ల మెయింటెనెన్స్ గురించి ఏ రోజున ఆలోచించలేదని ఎద్దేవా చేశారు. ధర్మపురి కి తలాపున గోదావరి ఉన్న ఇక్కడి ప్రాంత ప్రజలు త్రాగు నీటి కోసం డబ్బా పైన ఆధారపడాల్సి వస్తుంది. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంత మంది రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేశారో తెలుపాలన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రాంత నీటి సమస్యలను తాత్కలికంగా పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ వద్ద 1.80 లక్షల రూపాయల నిధులు ఉంచడం జరిగింది అన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మంత్రి హెూదాలో కొప్పుల ఈశ్వర్ కనీసం స్పందించలేదం. 10 సంవత్సరకాలంలో ఎంత మంది రైతు కుటుంబాలను కొప్పుల ఈశ్వర్ పరామర్శించారో చెప్పాలన్నారు. రానున్న వడ్ల కొనుగోలు విషయంలో మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లండి వెంటనే అట్టి సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీరు అందించక రైతులను మోసం చేసింది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ నాయకులతో ఎంత టచ్ లో ఉన్నారో వారి ఫోన్ చెక్ చేస్తే తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ రఫియోద్దీన్, శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జన జాతర సభను విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా**

**సూర్య కోనరావుపేట**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో శనివారం నిర్వహించే జన జాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా పాలన సాగిస్తుందన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు జన జాతర సభలో భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి గొట్టే రుక్మిణి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొర్ర రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పౌల్, సీనియర్ నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,ఎల్లయ్య, రాస రవీందర్, నారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు..

**సూర్య పెద్దపల్లి**



భారతదేశ మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల నేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మహనీయుల ఆశయ సాధన సంఘం కార్యాలయంలో ఆ సంఘం నేతలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ కొనసాగుతున్న నేపథ్యంలో తమ సంఘ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించినట్లు మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకురి కైలాసం తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర జేఏసీ అధికార ప్రతినిధి ఉస్తాం శ్రీనివాస్ ముదిరాజ్, ఎం ఆర్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండ్రా శంకర్, ఏఎస్ ఎస్ ముఖ్య సలహాదరుడు జనగామ జనార్ధన్, జిల్లా కన్వీనర్ పెరక రాజేశం, జిల్లా కో కన్వీనర్ మాచర్ల నర్సయ్య, పట్టణ అధ్యక్షులు, కండె కరుణాకర్, ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాస్, రెచవేణి రాజేశం, పట్టణ ఉపాధ్యక్షులు, బాణాల స్వామి, మంతిని వెంకటేష్, కుమ్మరి అంజయ్య, కాదశి లింగమూర్తి, తీర్రి బాలకృష్ణ, వోద్దపెల్లి ఎల్లేష్,అలవాలా ప్రశాంత్, కళ్లేపల్లి విజయ్ ఈదునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- డీఆర్డీఏ పిడి శేషాద్రి**

**సూర్య కోనరావుపేట**

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని డీఆర్డీఏ పిడి శేషాద్రి అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు అజ్మీరా తండా గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవాలని, దళార లను నమ్మిమోసపోవద్దని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అవకవతవలకు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబం ధిత అధికారులకు సూచిం చారు. కొనుగోలు కేంద్రాల రైతులకు ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ డిపిఎం పాపా రావు, ఏపీఎం రాకేష్,వ ుహిళ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు స్వాతి ,ఏగో శపు శిరీష, సులోచన, వసంత,సీసీ లు శోభ, రాణి ,శ్రీదేవి, బాల రాజు, రవి, జనార్ధన్, వివోఏ లు రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, సంధ్య, కవిత, రైతులు పాల్గొన్నారు.

## బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య మంథని**

కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీను బాబు సమక్షంలో మంథని నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్ పూసల సంఘం నాయకులు కావేటి సమ్మయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సమ్మయ్య కు దుద్దిల్ల శ్రీనుబాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాలశ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్, మంథని టౌన్ అధ్యక్షులు పోలు శివ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట బిజెపి సత్యాగ్రహ దీక్ష

**సూర్య జగిత్యాల టౌన్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా శాఖ పిలుపుమేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం రైతు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి,రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, బీర్పూర్ మండల జడ్పిటిసి పాత పద్మా రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, యాదగిరి బాబు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ మండల అధ్యక్షులు మండల జిల్లా పదాధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభం పున:ప్రతిష్టాపన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో 700 సంవత్సరాల పురాతన శ్రీ శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం నందు ధ్వజస్తంభం పున ప్రతిష్టాపన కార్యక్రమం వేణు ఆచార్యుల వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం వలన గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వందల సంవత్సరాలకు ఒకసారి జరిగే ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఆలయ చైర్మన్ కొలిపాక సత్తయ్య, ఎంపీటీసీ కొట్టే సందీప్ , చెల్పురి ఓదెలు, మేకల మారుతి, బుస మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ల రిటైర్డ్ మెంట్ జిఓరద్దు చెయ్యాలి

**సూర్య- కోరుట్ల**

తెలంగాణా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ పై వచ్చిన జీవో లో టీచర్స్ కు 1 లక్ష. ఆయాలకు 50, వేలు ఇస్తున్నట్లు ఆర్డర్ ను తెలంగాణా ప్రభుత్వం ఇవ్వటం దురదృష్టం కరం అని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు. 40 ఏళ్ల పాటు తక్కువ వేతనం తో గొడ్డు చాకిరీ చేపించి వయసు మీదపడిన వృద్ధాప్యం లో అనారోగ్యం తో బాధ పడే సందర్బంగా లక్ష. యాబై వేలు ముష్టి వేసినట్లు ఇచ్చి చేతులు దులుపు కోవటం బాధ్యతా రాహిత్యం అని అన్నారు. తక్షణమే జీవో ను రద్దు చెయ్యాలి అని రిటైర్డ్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు. టీచర్ కు - 5 లక్షలు ఆయా కు ఇవ్వాలి అని పెన్షన్ ప్రతినెలా 5 వేలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

## కొత్తపల్లిలో ఇఫ్తార్ విందు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి మసీదులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఆధ్వర్యంలో కొత్తపల్లి ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మాట్లాడుతూ రంజాన్ మాసం మొత్తం ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉంటారని అందరం అన్నదమ్ముల లాగా కలిసిమెలిసి కులమతాలకు అతీతంగా ఏ



పండగ వచ్చిన సంతోషంగా జరుపుకుంటామని తెలిపారు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ ముస్లిం పెద్దలు కౌన్సిలర్లు దేశిని రాధా సదానందం. ఎలగందుల సరూప శ్రీహరి. పిట్టల శ్వేత రమేష్. మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్.సతీష్ రెడ్డి. ఉడుత వెంకటేష్. రామచంద్రం. శ్రీను సంకీస సురేష్. మటెట్టి రాజకుమార్ . షరీఫ్.సునీల్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.